
# నిరీక్షణం

జి. ఉషారాణి



సంధ్యాదేవి పశ్చిమ సిగలో బంగారు ముద్దబంతి ముడిచి మేలిమి బంగారు ముసుగును సవరించి, పచ్చని ప్రకృతి మాతను సెలవు కోరింది. 'ప్రేమ' నిద్రలేచి వొళ్ళు విరుచుకొని ఉల్లాసంతో ముందుకు నడిచింది. ఏదో వింతకోరిక! ఒక క్రొత్త కోరిక కలిగింది. ఈ లోకంలో పువ్వులేవీ ప్రేమకు నచ్చలేదు. ఒక నూతన పుష్పం కావాలి. అదే 'పూలరాణి'. ప్రేమ వెళ్ళి పూలదేవతయైన 'పారిజాతాన్ని' అడిగింది.

'పూలరాణి గులాబీ' అంది పారిజాతం.

'కాదు దానికి కోమలమైన శరీరం, తీయని పరిమళం, అందమైన రోజారంగు మృదువైన హృదయం, అన్నీ వున్నాయి. కాని హోదా, ఠీవి లేవు. రాజవంశపు స్వచ్ఛత, ధీరమైన హుందా లేదు, గులాబి కేవలం అందమైన కన్యలాగ జాలిగా, అమాయకంగా చూస్తుంది' అంది ప్రేమ.

'ఐతే కలువ పువ్వు'

'అది కాదు. దానికి స్వచ్ఛమైన నిర్మలమైన, తెల్లని వన్నెవుంది, ఠీవిగా తల పైకెత్తి నిలబడే రాచరికపు దర్పమూ వుంది. కానీ గులాబీలోని గుణా లేవీ లేవు.'

'అలాగైతే రెంటినీకలిపి ఒక క్రొత్త పువ్వు సృష్టించాలి.

'ఏంటది'?

'పద్మం'

ప్రేమ సంతోషంతో అందుకుంది పద్మాన్ని. పద్మం పూలరాణిగ సృష్టించబడింది. ప్రేమ మక్కువతో పద్మాన్ని హృదయానికి హత్తుకొని ఈ లోకానికి వచ్చింది. నిర్మలమైన సరస్సులో ప్రతిష్ఠించి వెళ్ళిపోయింది.

సంధ్యాదేవి సూర్యునివెంట పశ్చిమ దిశకు నడిచింది. రేరాజు తన చల్లని హస్తాలతో తట్టిలేపగా నిద్రలేచి, వెండి జిలతారు తీగల మబ్బు తెరలు తొలగించుకొని నీలాకాశపు సౌధంతో తారకలు చిరునవ్వులు చిందించి నిరీక్షిస్తున్నాయి. వెండి వెన్నెల వర్షం కురిసి, కలువ కన్నెలు కలకలలాడి తమ రాజును పిలుస్తున్నాయి, చిరుగాలికి వికసించిన కలువల కదలికలో కొలను కలవర పడింది.

అప్పుడే తల్లి కౌగిలి వీడి లోకంలో అడుగు పెట్టింది, పూలరాణి పద్మ. విడి విడని రేకులు ఇంకా తన పసి రోజా వన్నె తళుకునీ, తియ్యని పరిమళాన్ని సంతరించుకో లేదు. మృదువైన లేత హృదయం ఎదిగీ ఎదగని స్థితిలోనే ఉంది' నీరజ, వనజ, సరోజ, పంకజ, వాళ్ళంతా తనలాగే ఇంకా యవ్వనాన్ని పుంజుకుంటున్నాయి. తన ప్రక్కనున్న కలువలు జాబిల్లి ప్రేమ హస్తాలలో ఆడుకుంటున్నాయి. పద్మహృదయం ఎందుకో

పులకరించి ఊహాలోకాలకు పరుగు లెత్తింది. అందమైన చందమామను చూస్తే అందుకోవాలని పించింది. అర మోడ్పు కన్నులతో చూస్తూ రేకులన్నీ విప్పుకొని పక్కున నవ్వింది. చుట్టూ ఈ తుమ్మెదల రొద, సీతాకోక చిలుకల అల్లరి మనస్సుకు చిరాకు కలిగించాయి. ఈ నీటిలో బురదలో పుట్టి, బురదలో పెరిగి, బురదలోనే పురుగులాగ నశించి, ఏమిటీ జన్మసాఫల్యం ? ఈ చలనంలేని శిలాసదృశ జీవితాన్ని, ఈ బందిఖానాలో బానిస బ్రతుకుని, ఈ నరకాన్ని భరించలేక పోయింది. అన్నిలోకాల అందాలు ఆనందాలూ—తనకు కావాలి—అందరి స్నేహం అందరి ప్రేమా తనకు కావాలి. మబ్బు తెరలమాటున దాగి తారలతో దోబూచు లాడుతున్న ఆ చంద్రుడూ తనకు కావాలి—ఇంక నిలువలేక బయలుదేరింది, తల్లిని పిలుపుకోరింది. తల్లి కోపంతో మండలించింది. బాధతో కృంగిపోయింది. 'భ్రాంతిలో పడి ఎండమావులకు పరుగెత్తవద్దని' హితవు చెప్పింది. 'అందని ఆశలకై అర్రులుచాచి మోసపోవద్దని' బతిమాలింది. 'కమలాప్తుని సుభాగమనానికై పవిత్రమూర్తివై నిరీక్షించి యుండుమని' అర్థించింది.

కాని పద్మ వినేస్థితిలోలేదిప్పుడు 'ఎప్పుడో వస్తాడని తాను చూచి యెరుగని ఆ సూర్యునికోసం అంతవరకు మొద్దులా నిరీక్షించుకొని కూర్చోవటం కేవలం మూర్ఖత్వం' అని అనుకున్నది. మాతృమూర్తి కన్నీటి బిందువులైనా తుడువకుండా, గాలిలో తేలిపోయింది. ఆడుతూ, పాడుతూ, ఆకాశాన పయనించి వెండికొండ చేరుకుంది. గగన సౌధాలలో మంచుమేడ మండపంలో నిండుజాబిల్లి సన్నిధిని వ్రాలి అతని సౌందర్యంలో కరగి పోయింది. హృదయాలను కలిపి సమానంగా పంచుకుంది, ఆడింది, పాడింది, కాని ఎంతకాలం? కొద్దిక్షణాలే, మంచు మేడవీడి మబ్బుతెరల ఎన్నింటినీ తొలగించుకొని వెళ్లిపోయాడు చంద్రుడు. ఎక్కడికి? కలువకన్నెల కంటిచూపుల్లోనికి. తారల మనస్సుల్లోనికి. పద్మం కలవర పడింది. తనను విడిచిపెట్టి పోరాదంది. చంద్రుడు పద్మ స్వార్థానికి మండిపడి దూరంగా తొలగిపోయాడు: తన చెంతకు రావద్దని హెచ్చరించాడు. వెలవెలబోయింది. పాపం! ప్రాధేయపడింది, ఏడ్చింది, కనికరించమని వేడుకుంది. కాని పద్మ కన్నీరు వృథా అయింది. ఇంక తనస్థానం ఎక్కడ? మళ్లీ తన కొలను—తనతల్లి. లేదు మళ్లా అక్కడికి తను వెళ్లలేదు. అది శ్మశానం, నరకం! ఆ జీవితం తనకు అక్కరలేదు


ఐతే ఇంకెక్కడికీపయనం? వికశిత నేత్రాలతో నలువైపులా పరికించి చూసింది దూరంగా మరో అందమైన లోకం! కళ్లను జిగేల్ మనిపించే ఆలోకపువెలుగు! ఆలోకంలో అందంగా వెలిగిపోతున్న ఆదివ్యమంగళ విగ్రహం ఎవరిది? ఆమన్మథ మూర్తి ఎవరు? 'కుజరాజు' మందహాసంతో ప్రేమమాలికలు ధరించి తన వైపే చూస్తున్నాడు. పద్మం హృదయం ఉప్పొంగి తేలిపోయింది. క్షణంలో విలాసంగా 'కుజుని' స్నేహబాహు వల్లరిలో వాలింది. వింతలోకాల వింతసౌందర్యాలు, స్నేహ బంధాలు పద్మ హృదయాన్ని మురిపించాయి. తన అదృష్టానికి మురిసిపోయింది. విరిసిన రేకుల సౌరభాన్ని వెదజల్లి 'కుజుని' మైమరపించి ఉల్లాసంతో నృత్యం చేసింది. ఎంతసేపు? మరుక్షణంలో భయంకరమైన పిడుగుల గర్జన! సుడిగాలుల భీకర విలయ తాండవం. ప్రకృతి ప్రళయమై లోకాన్ని కదిలించింది. ధూళిరేగి పద్మ కళ్లల్లో దుమ్మునిండింది. సుడిగాలి తనని విసరికొట్టింది. 'కుజరాజు'నుండి దూరంగా ఇంకాదూరంగా ఎక్కడికో తేలిపోతూవుంది తను ఆపేశక్తి తనలో లేదు. భయంతో కెవ్వున అరచి కళ్లుమూసుకుంది రెండు చేతులతోనూ. చీకటి! కటిక చీకటి! ఈచీకటిలో ఎక్కడికీ తన పయనం? ఎంత దూరం; ఎంతవరకూ? ఇంతలో మసక చీకట్లు తొలగి వెలుగువచ్చింది. కాదు, తనే ఏదో వెలుగులోనికి వచ్చింది. కళ్లు తెరచి చూసింది. ఏమిటీ వింతవెలుగు!? తన దేహచ్ఛాయలో కలసిపోయే గులాబీ వన్నె వెలుగు! ఆ గులాబీ వెలుగులో అదొక వింతలోకం! ఆ వెలుగునంతటినీ తనలో ఇముడ్చుకొని మేరువులా నిలచిన ఎవరా సౌందర్యమూర్తి!!? ఈ లోకానికి రాజా! 'బుధుడు' పద్మం తన అదృష్టం అనుకుంది.

లోకంలో ఎవ్వరికీ లభించని ఆ అందాలు ఆనందాలు తనకు నిజంగా ఇలా లభించటం తనఅదృష్టం! క్షణంలో బుధుని సన్నిధిని వ్రాలింది. బుధుడు ప్రేమతో లేవనెత్తి ఆదరించాడు. స్నేహంలోని మాధుర్యాన్ని చవిచూపించి పద్మాన్ని మైమరపించాడు. బుధుని దివ్యసన్నిధిలో తన జీవితం సార్థకం కావాలనీ, ఎన్నో కోరికలతో ఆక్షణంలోనే ఎన్నోకలలుకంటూ అతని విశాలవక్షంలో ముఖందాచుకొని నిద్రపోయింది. బుధుడు ప్రేమతోలాలించి ఆలోచిస్తున్నాడు. ఇంతలో పద్మం నిద్రలో త్రుళ్లిపడింది. అదొక భయంకర దుస్స్వప్నం! భయంకర రూపాలు, వికృత శబ్దాలూ ఆమెను చుట్టుముట్టాయి. భక్కసి మూకలు, అస్థిపంజరాలు ఆమెను పట్టుకున్నాయి. ఎక్కడికో ఈడ్చుకుపోతున్నాయి. పెనుగులాడి వదిలించుకొంది. భయంతో అరచి కళ్లుతెరచింది. ఏమిటి? కలా! నిజమా!? తన బుధుడు ఎక్కడ? ఏమిటది? తనచుట్టూ ఎర్రని రక్తపుకాంతి!? బుధునికోసం గులాబీ మేడలన్నీ వెదికింది, ఎలుగెత్తి పిలిచింది. బుధుడు కన్పించలేదు. పలుకనూలేదు!? ఎందరో దివ్యాంగనలుగట్టిగా నవ్వుకుంటూ వస్తున్నారు ఎవరు? అప్సరసలా! కిన్నెరలా? గంధర్వ కన్నెలా? జవాబులేదు. తన్నుచూసి హేళనగా నవ్వుతున్నారు. తన బుధుని చూపమని వారిని అర్థించింది. క్షణంలో ఆకన్యలు కోపంతో గర్జించారు. 'తక్షణం ఈలోకం విడిచివెళ్లిపో, పో!! లేదా భస్మమైపోతావు పోపో!!' పద్మ హృదయం పగిలింది, తన బుధుని ఒక్కసారి చూపమని జాలిగా వేడుకుంది. కాని ఎవ్వరూ తన ప్రార్థన వినలేదు, ఎర్రని రంగులో కరిగి గాలిలో తేలిపోయారు.

పద్మం భారంగా నిట్టూర్చి చుట్టూ చూసింది అంతా శూన్యం, మళ్లీ చీకటి! ఎవ్వరూ లేరు. ఇప్పుడు ఎక్కడికీ తన పయనం!? అంతులేని ఈ విశాల విశ్వంలో తనకు స్థానమేలేదా!?? తాను చేసిన పాపం ఏమిటి? ఆ భగవంతునికి ఎందుకీ పక్షపాతం? చెయ్యనినేరానికి తన కెందుకీశిక్ష? ఆలోచిస్తూ దారిలేని వింతలోకాలలో ఎగురుతూవుంది పద్మం. కనుచూపుమేరలో ఒకదివ్య భవనం—నీలం

వెలుగుల్లో నీలంగా మెరిసిపోతూ! నీలాలు తాకిన ఆసౌధం దివ్యకాంతులీనుతూ వుంది! ఆకర్షించిన ఆ వింతలోకంలో పద్మం దిగింది. నీలివర్ణపు వింతకాంతులతో, మనోహరదృశ్యాలతో కన్నులపండువగావుంది. రాజభవనంలో ఉద్యానవనం, ఆవనంలో నీలిపుష్పాల నీలికొలను. ఆకొలనులో జలకాలాడుతున్న కన్యలెవరు? ఆనీలి కన్యలమధ్య బంగారువన్నెలో మెరిసిపోయే ఆ రాజకుమారుడెవరు? అది 'అంగారక లోకం' అతడు అంగారక రాజకుమారుడు! అతనితోకలసి జలకాలాడుతున్న ఆ జల కన్యలను చూచి ఈర్ష్యపడింది. చివాలున రాకుమారుని సరసను వాలింది. రాకుమారుడు పద్మాన్ని చూసి లోకాన్ని మరచిపోయాడు. తన బంగరు వన్నెకు ఆ గులాబీవన్నె 'భగవంతుడు పంపిన తన ప్రేయసి' అనుకున్నాడు.

పద్మం రాకుమారునితో అంతఃపురం చేరిం


ఎక్కడ
లైఫ్‌బాయ్ వున్నదో
అక్కడ ఆరోగ్యము వున్నది

లైఫ్‌బాయ్‌తో స్నానము మీకు అత్యంత ఆరోగ్యమైన హాయి గొలుపుతుంది.
లైఫ్‌బాయ్‌లో ఉత్తమమైన సబ్బులో వుండ వలసిన అన్ని సుగుణములే గాక ఇంకా
ఎన్నియో వున్నవని మీరు తెలిసికొందురు.

లైఫ్‌బాయ్ మురికిలోగల క్రిములను కడిగి వేస్తుంది


లింటాస్-L.32-140 TL

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

వేది. 'ఈలోకానికి ను రాణి—రాకుమారుని 'హృదయానికి రాణి' అని తన మనసుకు చెప్పుకుంది. తన అక్కలు, చెల్లెండ్రు— పంకజం, జలజ, కమల, సరోజలను తలచుకొని 'అమాయకులూ, మూర్ఖలూ' అనుకుంది. జాలిపడింది వారివిూద. సింహాసనంపై రాకుమారుని ప్రక్కన కూర్చుంది. అతని వక్షంపై వ్రాలి ఏవో ప్రియవాక్యాలతో అమృతాన్ని నోటికి అందిస్తూవుంది. ఇంతలో అంతఃపురం చుట్టూ కోలాహలం! జనసందోహం! ఎందుకు? ఏమిటా కలకలం?? ప్రజల తిరుగుబాటు విప్లవం!! పద్మంచేతి అమృతపాత్ర ఎగిరి నేలపడింది. అమృతం నేలపాలైంది. ప్రజలు రాకుమారుని నిర్బంధించారు. 'పరలోకపు స్త్రీ; పరజాతి స్త్రీ; ఈలోకానికి మహారాణి కానేరదు! అది అసంభవం!! ఈలోకం అంగీకరించదు! రాకుమారులు ఆమెను వెడలగొట్టాలి!!' ఇదీ జనతావాణి. రాకుమారుని అభ్యర్థన ప్రజలు మన్నించలేదు. కనీసం పాదదాసిగానైన తనస్థానం నిల్పమని వేడుకుంది పద్మం! జనతావాణి సమ్మతించలేదు.

'తక్షణం ఈ లోకాన్నే వదలిపో! ఫో ఫో!' అంటూ ఘర్జించాయి వెయ్యి కంఠాలు. పద్మ హృదయం గజ గజలాడింది. గట్టిగా కళ్లు మూసుకుంది. కన్నీటితో తడిసింది హృదయం. కన్నీళ్లు వర్షించగా గమ్యం తెలియని గమనంలో ఎగిరిపోతూవుందిపద్మం. ఎక్కడికి ? ఏమో! తనకు తెలియదు. విధి తీసుకువెళ్లిన చోటికి! గుండె రాయిచేసుకొని అనంతంలో సాగిపోతూవుంది. ఇంతలో ఒక వింతయిన వెలుగు. ఆకుపచ్చని వెలుగులు విరజిమ్ముతున్నాయి. పద్మ ఆగింది. ఆ లోకంలో దిగి కుతూహలంగా చూడసాగింది. పచ్చనిమేడలు, పచ్చనినీరు, అంతా వింతగా వుంది. ఇంకా ముందుకు సాగింది పద్మ. ఏవో రక్కసి రూపాలు భయంకరంగా ఎదురుగా వస్తున్నాయి. భయం వేసింది. వారి శరీరం కూడా పచ్చగా వుంది. కళ్లు ఎర్రగా అగ్నికణాలులా వున్నాయి. పద్మ యింక నిలువలేక ఎగిరిపోయింది. ఇదే 'నరక'మేమో!' అనుకుంది. లేక 'యమలోక'మేమో!' అది 'శుక్ర' లోకం. రాజా

(58వ పేజీ చూడండి)




తేలికగా, హుందాగా మరియు పొదుపుగా

మోడల్ MEI—16 బాండ్ 3
ఆల్ వరల్డ్, 7 ట్రాన్సిస్టర్స్ అండ్ డైడ్.
6 వి. 4 సెల్స్ 950 ఎవర్‌రెడీ లేక వానికి
సమానమైనవి. ఐదుపు & మన్నికైన
21×12×5cms. WT. 1 కేజి మెటల్
డెకొరేటెడ్ కాబినెట్. ధర: రు. 165.
లెదర్ కేస్ మరియు స్థానిక పన్నులు అదనం.



మావద్దగల అనేక యితర మోడల్స్‌కై మాతో సంప్రదించండి.
కావలసిన ఇతర వివరాలకు మీ స్థానిక డీలర్లను సంప్రదించండి లేక మాకు వ్రాయండి.
ప్రతినిధులు లేని ప్రాంతములందు డీలరు కావలెను.

ఆకాష్ ట్రాన్సిస్టర్లు

**Akash transistors**

మెస్సర్స్ మధు ఎలెక్ట్రానిక్స్ (ఇండియా) ప్రైవేట్ లి॥
67-D, (A.S.V.), కమలానగర్, ఢిల్లీ-7.

లోకల్ డీలర్లు:— * ఆర్. ఎం. ఎస్. రేడియో హౌస్, 114, రైల్వే స్టేషన్ రోడ్, తిరుత్తురైపూండి. * రాధా కార్పొరేషన్, 5, కోవిల్ వీధి, దిండిగల్. * బెరి రేడియో హౌస్, 284, రామనాధ్ రోడ్, మధురై. *విజయరాజ్ రేడియో సర్వీసింగ్ సెంటర్, నెం. 70-ఎల్.ఎఫ్.వి.ఎం. రైల్వే ఫీడర్ రోడ్, రామనాధపురం. * వీనస్ ఏజెన్సీస్, 42-ఎ, తేరు వీధి, సేలం-1. * మురళి ఎలెక్ట్రానిక్స్, 102, కుమరన్ రోడ్, తిరుప్పూరు. * ముత్తుకుమార్ రేడియో హౌస్, 54, పండరినాద్ కోవిల్ వీధి, కరూరు. * రేడియో ప్యాలెస్, కన్నన్ బజార్, కారైకుడి. * రామన్ & కంపెనీ, రైల్వే ఫీడర్ రోడ్, తెన్‌కాశి. * ఫాతిమా ప్యాలెస్, పెనాడం. * రాయల్ రేడియో, 79 బిగ్ బజార్ కొత్తనల్లూరు. * కందన్ & కంపెనీ, 22, జవహర్‌లాల్ నెహ్రూవీధి, పాండిచ్చేరి. * ఉమా ఎలెక్ట్రికల్స్, వి.ఆర్ విజయపురం, తిరువారూరు.

# కుమారి కాంచన * ఉగాది కోరికలు

'ఉగాది పండుగంటే ఆ బాలగోపాలాన్ని ఆనందోత్సాహాల్లో ముంచెత్తే మంచి రోజు అని నా అభిప్రాయం' నా మటుకు నాకు ఉగాది అన్ని పండుగల్లా అనిపించదు ఇతర పండుగలు పూజలు, దైవసంబంధమైన చింతన కలిపిగా వుంటాయి కానీ, ఉగాదిపండుగను ఏ దేవునికిగానీ, పురాణగాథకు సంబంధించినదిగాగానీ మనంజరుపుకోము ఆ రోజు వేడుకల్లో ఏదో కొత్తదనం కనిపిస్తుంది నూతన వుత్సాహం మనలో కలిగి కొత్త శక్తి కల్గుతుందా అనిపిస్తుంది. జీవితంలో కొత్త ఆశలు చిగురిస్తాయి. గతంలో కల్గిన నిరుత్సాహం, మనఃక్లేశము, చదువు పాల్గొని బహుళ అమావాస్యలో తీరిపోయినట్లుగా కన్పడుతుంది నిజంగా పోతాయా? పోవు. ఆ పండుగనాడు మనకు తెలియకుండానే చిరస్మరణీయమయిన అనుభూతులు ఆకళింపుకొస్తాయి

ఉగాదిరోజున ఏవేవో తియ్యని కోరికలు మధుర స్మృతులు మన బుర్రలో గిర్రున తిరుగుతాయి దీనినే 'న్యూ ఇయర్ రిసల్యూషన్' అంటాను తలవని తలంపుగా నా జీవితం సినిమా పరిశ్రమలో, తద్వారా కళాసేవలో లీనం చేసింది తమాషాగ నేర్చుకున్న భరతనాట్యం నన్ను కళాకారిణిగా మార్చివేసింది ఒకనాటి ఉగాదినాడు ఫ్లాన్‌గా యేర్పడ్డ కోరిక నేడు నన్ను ప్రముఖ కథానాయికను చేసింది. నాకు యశస్సును, డబ్బును, హోదాను తెచ్చిపెట్టింది.

దావేష్మ శైవనిర యం అంటాను. నన్ను మీ ఉగాది కోరికలగురించి వ్రాయమంటే, దేవుడు వున్న పాళంగా ప్రత్యక్షమై వరం కోరుకోమంటే ఏ మడుగగలను? అడగడానికి తికమకపడ్తాను అలాగే కోరికలు అని జనరలైజ్ చేస్తే కొత్తగా చెప్పేందుకు ఏవీ కనబడవు



కుమారి కాంచన.

అందుకని ఏవిగా లేవని చెప్పడానికి వీలులేదు- బోలెడన్ని వున్నాయి.

ఉగాది పండుగరోజు నాకు యిలా మంచి మంచి కోరికలు రావాలంటే, ప్రేక్షకుల, ప్రేక్షకుల, దర్శక, నిర్మాతల ఆశీర్వాదాలు నాపై వర్షించేను, నావాళ్లు మీరు యీ ప్రపంచం అంతా ఉగాదినాటి సంతోషాన్ని, వైభవాన్ని ప్రతిరోజూ కల్గి వుండే బాగుంటుందనిపిస్తుంది ఈ ఉగాదికి యిక వుంటా—మరి రేపటి ఉగాదికి మళ్లీ కలుస్తా!

## నిరీక్షణ

(50 వ పేజీ తరువాయి)

'శుక్రుడు' ఆ ప్రజలు రక్షణ రూపులు. దుర్మార్గులు శుక్రుడు మాత్రం దివ్య స్వరూపుడు సుందర రూపంలో దేవతలను మించినవాడు ఈ లోకంలో తను బ్రతకలేను అనుకుంది, పద్మ వెంటనే పయనించసాగింది శూన్యంలోనికి రాజ ప్రసాదంపై తేలిపోతూ 'శుక్రుడి' మాచి నిలిచిపోయింది అతని కళ్లలోని పవిత్రమైన వెలుగు, గంభీరమైన ముఖం; చూసి పద్మం ఆగిపోయింది అనుకోకుండా అతని దగ్గరకు వెళ్లింది పద్మను చూసి ముఖం ప్రక్కకు తిప్పుకొని వెనుకకు తిరిగి పోయాడు శుక్రుడు కనీసం కన్నెత్తి కూడా చూడలేదు పద్మ హతశురాలై కృంగిపోయింది. తన సౌందర్యం తన యవ్వనం, అంతా భ్రమయేనా? అనుకుంది, తనంత తానే పిలిచి స్నేహాన్ని అర్థించింది ఇంత నిరాదరణకు తను చేసిన తప్పేమిటి? అని అడిగింది 'నాకు అర్హతలేదా?' అని అడిగింది జవాబు 'లేదు'. 'కారణం'

'కారణం!? తెలుసు నీ హృదయానికి, నీ ఆత్మకు తెలుసు! చంచల మనస్సుతో కళ్లు మూసుకుపోయి హృదయాలతో ఆటలాడుకుంటూ, అజ్ఞానంతో నీ జీవితాన్ని పాప పంకిలం చేసుకున్నావు నీ చరిత్ర లోకం ఎరుగును! నేను పవిత్రుడను. నీలాంటి వాళ్లకు ఇక్కడ స్థానం లేదు – వెళ్లిపో!' అన్నాడు కోపంతో శుక్రుడు. ఇంతటి అవమానమూ సహించి ఇంకా ఎలా బ్రతికి ఉన్నానా అని ఆశ్చర్యపోయింది పద్మం! తాను 'నిర్దోషినని' చెప్పాలనుకుంది కాని అతడు అవకాశం ఇవ్వలేదు ఒక్కక్షణం ఇంకా అక్కడ నిలువలేక విశాల విశ్వంలో ఎగిరి పోయింది పద్మం.

తన జీవితంలో ఇంతవరకూ తాను చేసిన పొరపాటు ఏమిటో తనకు అర్థం కాలేదు! సాలోచనగా ప్రక్కకు చూసింది. దూరంగా, మరొక లోకం కనిపించింది. చీకటిలో ఉండి ఉండి మెరుస్తుంది. కుతూహలంతో ఆ లోకం చేరింది అది 'శనిరాజ్యం' రాజు 'శని' అతని సన్నిధిని సవినయంగా నిలిచి నమస్కరించింది.

(63 పేజీ చూడండి)

తెలియక పోవటంతో ఒక తూర్పు జర్మనీ కమ్యూనిస్టుపత్రికలో సమాచారం తెలిపిన వారికి 10 లక్షల రూబుల్స్ ఇప్పిస్తానని ప్రకటించాడుట.

తన సోదరుడి మరణంలో ఏదో మర్మం ఉందని స్వెట్లానా అభిప్రాయం.

ఇదంతా ఈ సంవత్సరం జనవరిన బయటపడింది వాషింగ్టన్ స్టార్ పత్రిక, స్టేట్ డిపార్ట్మెంట్‌వారు జాగ్రత్తగా పరిశీలించి ఎన్నో వివరాలు వెల్లడించారు.

మాలటోవ్ బంధువు సంగతిగాని, కుషింగ్ ఇతర బ్రిటిషు బందీల సంగతి గాని ఇప్పుడేవీ తెలియటంలేదు మొత్తం మీద జర్మన్ అధికారుల నివేదికలో అబద్ధాలు ఉండవని నిపుణుల అభిప్రాయం.

(కాపీ రయిటు. ఎఫ్. ఎఫ్ ఎస్.)

—బెర్నార్డ్ గ్వార్ట్‌జ్‌మాన్. ●

# నిరీక్షణ

(58వ పేజీ తరువాయి)

'వింత వింత లోకాల అందాలు చూసి చూసి విసిగిపోయానని, చివరికి ఈ లోకంలో నయినా ఒక సేవకురాలిగా తన జీవితం ధన్యం చేసుకుంటాననీ' అర్థించింది. గట్టిగా విరగబడి నవ్వాడు 'శని' 'పద్మా'! నీకు ఈ లోకంలో కూడా జీవించే అర్హత నశించింది! ధృవుని వద్దకు వెళ్ళి అర్థించు—కరుణా హృదయుడు. అతడు నిన్ను ఆదరించవచ్చు' అని చెప్పి సాగనంపాడు. పద్మం హృదయం తునాతునకలైంది. తన విలువ తనకు తెలియకుండా ఎంత హీనంగా దిగజారిపోయిందో అర్థమైంది. తనకు అనంత విశ్వంలో ఎక్కడా చోటులేదు!! 'ధృవ'లోకాన్ని రయ్యిగా చేరుకుంది. అత్యున్నతమై దేదీప్యమానంగా వెలిగిపోతూవుంది! ఆ ధృవలోకం!! పద్మం కళ్ళు తెరవలేక మూసుకుంది. ఆమె కళ్ళు ఆ వెలుగులో ఆమె తనువెల్లా ప్రక్షాళనమై నిష్కళంకమైంది. ధృవుని దివ్య తేజస్సులో పద్మం పవిత్రమై క్రొత్త రూపాన్ని కూర్చుకుంది. ఆమె హృదయంగత మెరిగిన ధృవుడు ఆశీర్వదించాడు. 'పద్మా' నిన్ను నీవు మోసం చేసుకున్నావు! నెలవుతప్పి నిజస్థానం వదిలి, తీరనిదాహంతో ఎండమావుల వెంటబడి మోసపోయావు. నీరాజా, కమలాప్తుడు, సూర్యభగవానుని రాకకై నీవారంతా నీరాజనాలెత్తి నిరీక్షి


# శ్రీమతి సావిత్రి గణేష్

మద్రాసు, త్యాగరాయ నగరు నందు గల

## వీనస్ ట్యుటోరియల్ కాలేజి

ప్రిన్సిపాలుగారైన శ్రీ వై. రామోజీరావు గారిని



చాలకాలముగ ఎరుగుదును. వారు తమ కాలేజి విద్యార్థులకు క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్పించుచూ ఏ విధంగా శ్రమపడుచున్నది నాకు తెలుసు. వారు మద్రాసులోని తెలుగు విద్యార్థులకు ఎంతో సహాయపడుచున్నారనుటకు సందేహము లేదు వెనుకపడిన పిల్లల ప్రతి ఒక్కరియందు తగు జాగ్రత్త, శ్రద్ధ చూపించుట ప్రశంసనీయం.

వారికి యిందుమూలముగా
నా ఉగాది ప్రత్యేక శుభాకాంక్షలు
తెలుపుకొనుచున్నాను.

(సం) సావిత్రి గణేష్.




**శారదా గోల్డు కవరింగ్ వర్క్సు (REGD)**

చిలకలపూడి P.O. మచిలీపట్నం-2 ఇండియా.

మిస్తున్నారు. వారిని నిరసించి తొందరపడి పరుగులెత్తావు — ఫలితం అనుభవించి, ప్రాయశ్చిత్తంతో పునఃపవిత్రతపొందావు— నీ నిజస్థానాన్ని చేరుకొని ఆ సూర్య భగవానునికై నిరీక్షించి, జన్మసార్థకం చేసుకో—వెళ్ళు' అని పలికి అంతర్థాన మయ్యాడు.

పద్మ కళ్ళు పూర్తిగా తెరచికొని పశ్చాత్తాపంతో కృంగిపోయింది. వెంటనే తన నిలయానికి బయలుదేరింది. 'కమలాప్తుడు' తనను మన్నిస్తాడా? హీన చరితయైన తన్ను స్వీకరిస్తాడా? అంటూ పడివడిగా వస్తూవుంది. ఇంతలో లోకాలన్నీ స్వచ్ఛమైన వెలుగులో నిండి పోయాయి. భరింప శక్యంగాని వెలుగు! చీకటిలోకాలు రంగురంగులలోకాలు తిరిగి 'పద్మంకళ్ళు' సూర్యుని కిరణాలను భరించలేకపోయాయి. పద్మం కలవర పాటుతో పరుగెత్తింది. సత్వరం తన స్థానం చేరుకోవాలి. కాని ఎట్లా? ఏమిటా అగ్నిజ్వాలలు! సూర్యుని హృదయంలో ఎట్లా ఐక్యం కావడం? ఎప్పటికీ భూలోకం చేరలేక ఆవేదనతో వస్తోంది. మధ్యాహ్నం గడిచింది. సంధ్యా సమయం వచ్చింది. 'పద్మం' 'అమ్మా'! అని అరచి కొలనులో పడింది. కాని అప్పటికే పశ్చిమాద్రిని దాటిపోయాడు. సౌందర్యాన్వేషణలో, అలౌకిక క్షణలో తన జీవితాన్నే బలి మోసపోయింది. కడసారి కొ ప్రాణాలు నిల్పుకొని, తన వేయికనులతో నిరీక్షిస్తూ ఒడిలోవాలిపోయి కన్నుమూ

## ఆటలు!

### భారత్ దక్షిణాఫ్రికాలు 'డేవిస్ కప్' ఆడిన సంగతి డా. సేన్‌కి తెలిదా



మెక్సికోలో పయిఆక్టోబర్‌లో జరగపోయే ఒలింపిక్స్‌లో భారతదేశం పాల్గొనక పోవచ్చు. మన ప్రభుత్వం మన జట్టుని వెళ్ళ నివ్వదేమో.

అదే గనక జరిగితే ప్రపంచ హాకీ బిరుదు ఉంచుకునే అవకాశం ఇండియాకి లేకుండా పోవచ్చు.

ప్రపంచ ఒలింపిక్స్ కమిటీ దక్షిణ ఆఫ్రికాని పాల్గొన నివ్వటానికి నిశ్చయించింది. దక్షిణ ఆఫ్రికా అనుసరించే జాతి విచక్షణ విధానాలని పట్టి ఈ నిర్ణయం ఎన్నోదేశాలకి ఆశ్చర్యం కలిగించింది.

రష్యా ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలన్నది.

క్రీడారంగంలో రాజకీయాలకి తావు ఉండరాదు కాని దక్షిణ ఆఫ్రికాని రానివ్వకూడదని వా అభిమతం.

1962 లో జకార్తాలో ఆసియా ఆటలు జరిగాయి. వాటికి ఇస్రాయిల్, ఫార్మోసాలని పిలవలేదు. దాని పరిణామంగా కొన్ని అసహ్యకరమయిన సంఘటనలు జరిగాయి. భార ఈ రెండు దేశాలనీ పిలవా కాబట్టి జకార్తాలో మన ప్రతి మీద దండెత్తారు ఇండోనేసియ

దక్షిణ ఆఫ్రికా విధానాలుఘోర నవే కాని వారిని డేవిస్‌కప్, అం తీయక్రికెట్ కాన్ఫరెన్స్‌వారుత లలో పాల్గొన నిచ్చారు; అప్పుడు అభ్యంతరాలు ఏమయ్యాయి? అ పప్పకున్న ప్రభుత్వం ఇప్పుడు పెడ్తోంది దేనికి? లోక్‌సభలో సేన్ (విద్యాశాఖ మంత్రి) భారత దక్షిణ ఆఫ్రికాతో డేవిస్ కప్ మ ఆడిన సంగతి తెలియదన్నారు!

ఎన్నో దేశాలు రాకపోతే ఒలింపి కమిటీ వారే భయపడి ద. ఆఫ్రికా మానిపిస్తారేమో!

* * *

ఆక్లాండ్‌లో (మార్చి 12 నాడు) భారత క్రికెట్టు జట్టు న్యూజిలాండుని టెస్ట్ మాచ్‌లో వోడ గొట్టింది. పాటవుడీ నవాబుకి జేజేలు! సూర్తి, బోర్డే, ప్రసన్నలు చాలా బాగా ఆడారు.

—కె. ఎస్. నరసింహన్

స్త్రీలకు గౌరవప్రదమైన
ఉద్యోగాలు

ఒక ప్రసిద్ధ పత్రికా సంస్థ అన్ని పట్టణములలోను మంచి జీతముపై ప్రతినిధులను నియమించగోరుచున్నది.
సామాన్య విద్యార్హతలున్న చాలును. చురుకుదనము చొరవ అతి ముఖ్యము.
గౌరవప్రదమైన ఉద్యోగావకాశములను కోరు సోదరీమణులు పూర్తి వివరములతో వ్రాయండి.

బాక్సు నెం. 408 A,
C/o. ఆంధ్ర సచిత్ర వారపత్రిక,
7, తంబుచెట్టి వీధి, మద్రాసు—1.

పొలములను స్వయముగా సర్వే చేయుటకై రైతులు, పట్వారీ / కరణం, సర్పంచ్ / సభ్యులు, ట్రైనింగ్ పొందుచున్నవారు చదువతగినవి : 'రైతుల భూములు - సర్వేచేయుపద్ధతులు' (రు 4.80)
'సర్వే పరీక్షలు' (రు 6.80)
శ్రీ దుర్గా విద్యా మండలి,
విజయవాడ—2.

Edited Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press: 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.